CAREERINDIA

# MODEL PAPER FOR TELUGU – TELANGANA STATE (CODE:089)
## CLASS – X
## SECOND TERM (OCTOBER 2016-MARCH 2017)

సమయం: 3 గం    మార్కులు: 90

భాగము – ఏ

1. ఈ క్రింది గద్యాంశాన్ని చదివి అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానం ఎంచుకుని రాయండి. 6×2=12

జీవిత చరిత్రలు రచించటం సామాన్య విషయము కాదు అందుకు ఎంతో ప్రతిభ అవసరం. జీవిత చరిత్రలను కూలికి వ్రాయువారు చాలా మంది ఉన్నారు తమ పొట్ట నింపుకొనుటకై శక్తి సంపన్నులను సకల అలంకారాలతో వర్ణించి రావణున్ని రామునిగా, హిరణ్యకశిపుని విష్ణుమూర్తిగా, పోతరాజును భోజరాజుగా, పిసినారిని మహా దానశీలునిగా చిత్రించి నవ్వుల పాలగుచున్నారు. అట్టి చరిత్రలు నాలుగు దినాలు పాటు కూడా ఉండవు. జాన్సన్ చరిత్ర రాసిన బాస్వెల్ కు దమ్మిడి లాభం రాలేదు కానీ ప్రపంచ చరిత్రలో గొప్ప జీవిత చరిత్ర అయినది జీవిత చరిత్రలు కొని చదవండి అంటే అవి చాలా నీరసంగా ఉంటాయని జనులు భావిస్తారు. వాటితో పాటు ఒక అమృతాంజనం కూడా తీసుకోవాలనే హాస్యపు మాట కూడా ప్రచారంలో ఉంది జీవిత చరిత్రల్లో వినోదం కోసం అబద్దాలు రాస్తే అది మదన కామరాజు కథగా మారుతుంది. సత్యమునే చెప్పాలి, చక్కగానే చెప్పాలి. ఆవిధముగా చెప్పిన వాడే ఘనుడు. శైలి ద్వారా రచయిత గ్రంథానికి సొగసు చేకూర్చగలడు కాబట్టి జీవిత చరిత్రకు శైలి చాలా ముఖ్యమైనది.

ప్రశ్నలు:

i. జీవిత చరిత్రలపై జనుల భావన

అ) విరసంగా ఉంటాయని    ఇ) నీరసంగా ఉంటాయని
ఆ) సరసంగా ఉంటాయని    ఈ) అరసంలో చేరవచ్చని

ii. ప్రపంచంలో పేరుగాంచిన జీవిత చరిత్ర

అ) మైకెల్ జాక్సన్ జీవితచరిత్ర    ఇ) మెక్ గ్రాత్ జీవితచరిత్ర
ఆ) జాన్సన్ జీవితచరిత్ర    ఈ) జాకీచాన్ జీవితచరిత్ర

iii. జీవిత చరిత్రల్లో అబద్దాలు ఎందుకు రాస్తారు?

అ) ప్రమోదం కోసం    ఇ) ప్రమాదం కోసం
ఆ) ఆమోదం కోసం    ఈ) వినోదం కోసం

iv. గొప్ప జీవిత చరిత్ర రచించి కూడా దమ్మిడి సంపాదించనివాడు?

అ) బాస్వెల్    ఇ) బాస్కెట్
ఆ) బాస్వర్    ఈ) రాకెట్

v. జీవిత చరిత్రల్లో చెప్పవలసింది?

అ) అసత్యం    ఇ) సత్యం
ఆ) అపత్యం    ఈ) నిత్యం

vi. జీవిత చరిత్ర రచనకు ముఖ్యమైనది

అ) విశాలి    ఇ) శైలి
ఆ) పాళి    ఈ) జాలి

www.careerindia.com

CAREERINDIA

భాగం–బి

2. క్రింది సూచించిన పేరు, చిరునామాలతో విషయాన్ని వివరిస్తూ లేఖ రాయండి. $1\times 8 = 8$

"విత్తనాలను సకాలంలో అందించ వలసిందిగా కోరుతూ మెదక్ జిల్లా సంగారెడ్డి మండలం వీరన్నగూడెం నుండి యాదగిరి అనే రైతు జిల్లా వ్యవసాయ అధికారికి" రాసినట్లుగా ఒక లేఖ రాయండి .

3. నీ పేరు కృష్ణ, నువ్వు మెదక్ జిల్లా లోని శాంతినికేతన్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నావు. మీ బడిలో నిర్వహించిన శాస్త్ర విజ్ఞాన ప్రదర్శన (సైన్స్ ఫేర్) గురించి దినపత్రికకు వార్తానివేదిక నూరు పదాలలో రాయండి.. $1\times 6 = 6$

భాగం–సి

4. క్రింది పద్యపాదానికి గణవిభజన చేసి దిగువ నీయబడిన ప్రశ్నలకు క్రింది జవాబులలో సరియైన దానిని ఎన్నుకొని రాయండి.

గొడుగోజన్నిదమోకమండలమొనాకున్ ముంజియోదండమో! $4 \times 1 = 4$

i. పై పద్యపాదంలో గల గణాలు ఏవి?

(అ) భ, ర, న, భ, భ, ర, వ
(ఆ) మ, స, జ, స,త, త, గ
(ఇ) న, జ, భ, జ, జ, జ, ర
(ఈ) స, భ, ర, న, మ, య, వ

ii. పై పద్యంపాదం ఏ వృత్త పద్యానికి చెందినది?

(అ) శార్దూలం (ఆ) ఉత్పలమాల (ఇ) చంపకమాల (ఈ) మత్తేభం

iii. పై పద్యపాదంలోని అక్షరాల సంఖ్య?

(అ) 17 (ఆ) 18 (ఇ) 19 (ఈ) 20

iv. పై పద్యపాదంలో యతిమైత్రి ఎన్నో అక్షరం?

(అ) 10వ అక్షరం (ఆ) 11వ అక్షరం (ఇ) 12వ అక్షరం (ఈ) 13వ అక్షరం

5. క్రింది ప్రశ్నల దిగువ ఇచ్చిన సమాధానాలలో, సరియైన సమాధానాన్ని ఎన్నుకొని రాయండి. $4 \times 1 = 4$

i. ఈ వర్షముతో ఊరు సముద్రమైనది

(అ) అతిశయోక్త్యలంకారం
(ఆ) అర్థాంతరన్యాసాలంకారం
(ఇ) ఉపమాలంకారం
(ఈ) క్రమాలంకారం

ii. కృష్ణదేవరాయలు, పెద్దనామాత్యులు ఆముక్తమాల్యద, మనుచరిత్రలను రచించిరి.

(అ) క్రమాలంకారం
(ఆ) శ్లేషాలంకారం
(ఇ) దృష్టాంతాలంకారం
(ఈ) ఉత్ప్రేక్షాలంకారం

iii. అర్థాంతరన్యాస లక్షణం:

(అ) ఒక దానిని చూసి మరొకటిగా భ్రమించుట
(ఆ) సమర్థించవలసిన అర్థాన్ని సమర్థించుట
(ఇ) స్తుతి చేత నిందకాని నింద చేత స్తుతికాని తోచునట్లు చెప్పుట
(ఈ) చెప్పవలసిన దాన్ని ఎక్కువ చేసి చెప్పుట

www.careerindia.com

CAREERINDIA

iv. ఉపమాలంకారానికి ఉదాహరణ:

(అ) మాఊరిలో సముద్రమంత చెరువు ఉన్నది.

(ఆ) నక్షత్రాలు మల్లెలు విరబూసినట్లుగా అద్భుతంగా ఉన్నాయి

(ఇ) నగరారణ్య హోరు నరుడి జీవనఘోష

(ఈ) ఈ రాజు మూడవ కన్ను లేని శివుడు

6. ప్రశ్నల దిగువ ఇచ్చిన సమాధానాలలో, సరైన దానిని ఎన్నుకొని రాయండి $4 \times 1 = 4$

i. "ఊరువల్లెలు" – ఇది ఏ సంధికి ఉదాహరణ?

(అ) త్రిక సంధి (ఇ) ఉకార సంధి

(ఆ) గసడదవా దేశ సంధి (ఈ) ఇకార సంధి

ii. ద్విరుక్తం అంటే?

(అ) రెండు సార్లు చెప్పబడేది (ఇ) ఒక సారి చెప్పబడేది

(ఆ) మూడు సార్లు ఉచ్చరించబడేది (ఈ) రెండు మూడు సార్లు చెప్పబడేది

iii. త్రికములు అనగానేవి?

అ) అ, ఇ, ఎ అను అచ్చులు ఇ) ఎ, ఓ, అర్ అను అక్షరములు

ఆ) ఆ, ఈ, ఏ అను సర్వనామములు ఈ) ఇ, ఉ, ఋ అను అచ్చులు

iv. రుగాగమ సంధికి ఉదాహరణ:

(అ) పావురాలు (ఆ) గోపురాలు (ఇ) కాపురాలు (ఈ) గుణవంతురాలు

7. క్రింది జాతీయాలలో రెండింటికి అర్థాలు వ్రాసి, సొంత వాక్యప్రయోగం చేయండి: $2 \times 2 = 4$

i. పూసగుచ్చినట్లు iii. నీరుకారిపోవడం

ii. రెంటికి చెడ్డ రేవడి iv. వాసికెక్కు

8. క్రింది సామెతలలో నాల్గింటికి అర్థాలు రాయండి: $4 \times 1 = 4$

i. వెతకబోయిన తీగ కాలికి తగిలినట్లు v. పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం

ii. మసిపూసి మారేడు కాయ చేసినట్లు vi. ఓడలుబండ్లు బండ్లుఓడలు కావచ్చును

iii. పెరటిచెట్టు మందుకి పనికిరాదు vii. దొంగకు తేలు కుట్టినట్లు

iv. నవ్విన నాపచేనే పండుతుంది viii. రోటిలో తలపెట్టి రోకటి పోటుకువెఱచినట్లు

భాగం–డి

9.

i. క్రింది వాక్యాలలోని పర్యాయ పదాలు గుర్తించి రాయండి. $2 \times 2 = 4$

అ) రుద్రమదేవి కదనరంగంలో ఎందరో శత్రువులను తన కృపాణమునకు బలి ఇచ్చింది. అసి తోనే రాజులు విజయం సాధిస్తారు.

ఆ) అడవిలోని కరి చెరువులో నీళ్ళు తాగుతున్నది. అది తన వెనకనున్న గజములను రమ్మని పిలిచింది.

ii. క్రింది వాక్యాలలో గీత ఉంచిన పదాల యొక్క నానార్థాలను రాయండి. $2 \times 2 = 4$

అ) రాజు తన <u>మిత్రులతో</u> కలసి ఉదయిస్తున్న <u>మిత్రుని</u> చూచెను.

ఆ) ఈ <u>వర్షము</u> <u>వర్షములు</u> లేక అన్నదాతలు కష్టాలు పడుచున్నారు.

www.careerindia.com

CAREERINDIA

iii. కింది వాక్యాలలోని ప్రకృతి వికృతులను గుర్తించండి వేరు చేసి రాయండి $4 \times \frac{1}{2} = 2$

అ) పుడమి పైనున్న జీవరాసి బ్రతుకుటకు భూమి, నీరు, గాలి ఎంతో అవసరం.

ఆ) పుస్తకములు జాగ్రత్తగా చూసుకోవాలి. పొత్తములు మనకు స్నేహితునితో సమానం

ఇ) వరంగల్ లో వేయి స్తంభాల గుడి ఉంది. అందమైన ఆ కంబముల మీద ఎన్నో శిల్పాలు కలవు.

ఈ) నేను నగరం దిశగా వెళ్ళాను. ఆ దెస మంచిదని చెప్పారు.

10. కింది ప్రశ్నలలో రెండింటికి నూరు పదాలలో సమాధానములు రాయండి. $2 \times 4 = 8$

i. ఒక పత్రిక లోని సంపాదకీయాలను చదివితే ఆ పత్రిక ఆలోచనాధోరణలను దృక్పధాన్ని అర్థం చేసుకోవచ్చు. దీని పట్ల మీ అభిప్రాయం సోదాహణంగా రాయండి?

ii. గోలకొండ పట్టణం అందచందాలు వైభవం విశిష్టత గూర్చి విశ్లేషించండి?

iii. తెలంగాణము ఈజిప్టు వలె ప్రపంచపు అంగడి' అనడానికి కారణాలు రాయండి?

iv. గోలకొండ పట్టణము రచించిన రచయితను పరిచయం చేయండి?

11. కింది పద్యములలో ఒక దానికి ప్రతిపదార్థము రాయండి. $1 \times 8 = 8$

ఆకంఠంబుగ నిప్డు మాధుకర భిక్షాన్నంబు భక్షింపఁగా
లేకున్నం గడు నంగలార్చెదవు మేలే? లెస్స! శాంతుండవే!
నీకంటెన్ మతిహీనులే కటకటా! నీవార ముష్టింపచుల్
శాకాహారులుఁ గందభోజులు, శిలోంఛప్రక్రముల్ తాపసుల్!

పొత్తంబై కడునేర్పుతో హితము నుద్బోధించు మిత్రుండు, సం
విత్తంబై యొక కార్యసాధనమునన్ వెల్గొందు మిత్రుండు, స్వా
యత్తంబైన కృపాణమై యరుల నాహరించు మిత్రుండు, ప్రో
చ్చిత్తంబై సుఖమిచ్చు మిత్రుడు దగన్ శ్రీలొంకరామేశ్వరా!

12. కింది ప్రశ్నలలో రెండింటికి నూరు పదాలలో సమాధానములు రాయండి. $2 \times 4 = 8$

i. జీవన భాష్యం పద్య భాగ సారాంశమును రాయండి?

ii. వ్యాసుని పాత్ర స్వభావాన్ని వివరించండి?

iii. ఎటువంటి పనులు చేసే వారిని మానవరూపంలో ఉన్న రాక్షసులు అని అంటారు?

iv. 'జీవన భాష్యం' రచించిన కవిని పరిచయం చేయండి?

13. కింది ప్రశ్నలలో రెండింటికి నూట ఇరవై పదాలలో సమాధానములు రాయండి. $2 \times 5 = 10$

i. రాముని వ్యక్తిత్వం మనకు ఆదర్శప్రాయం, దీనిని విశ్లేషించండి?

ii. రామ రావణ యుద్ధాన్ని గురించి రాయండి?

iii. సీతాన్వేషణ వృత్తాంతాన్ని వివరించండి?

iv. రామ సుగ్రీవుల మైత్రిని గురించి రాయండి?

www.careerindia.com